క్లుప్తంగా

సేవల్లో ముందంజ



క్షతగాత్రుడిని 108 వాహనంలోకి ఎక్కిస్తున్న సాయిగురునాయుడు, యువసేన సభ్యులు

బొండపల్లి: గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తనయుడు, యువనాయకుడు బొత్స సాయిగురునాయుడు యువసేన సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తోంది. బుధవారం మధ్యాహ్నం గొట్లాం వద్ద బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ద్విచక్ర వాహనచోదకుడు గాయపడ్డారు. ఆ సమయంలో గజపతినగరం నుంచి వస్తున్న సాయిగురునాయుడు ద్విచక్రవాహన చోదకుడు పడిపోయి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే తన యువసేనలోని సభ్యుడితో 108 వాహనానికి ఫోన్ చేయించారు. క్షతగాత్రుడిని 108 వాహనంలో దగ్గరుండి విజయనగరం కేంద్రసర్వజన ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడి బంధువులు ఆస్పత్రికి వచ్చేంత వరకు ఆయన అక్కడే ఉండి సేవలదించారు.

నేత్ర వైద్యశిబిరం



వృద్ధుడికి నేత్రపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ వెంకటేష్

బొండపల్లి: మండలంలోని కొవ్వాడపేట గ్రామంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 మందికి ఆప్తాలమిక్ వెంకటేష్ నేత్రపరీక్షలు చేసి, 20 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరం సమన్వయకర్తలు సత్యనారాయణ, భాస్కరరావు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

జామి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రజలంతా సహకరించాలని సీఐ ఉపేంద్ర కోరారు. మండ లంలోని చింతాడ గ్రామంలో ప్రజలకు ఎన్నికల కోడ్‌పై మంగళవారం రాత్రి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడిన, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎస్‌ఐ వీరబాబు, సర్పంచ్ అప్పాన సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేడు ఉపకరణాల ఎంపిక శిబిరం

శృంగవరపుకోట: విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు పంపిణీ చేసేందుకు స్థానిక చింతబడిలో ఉన్న భవిత కేంద్రంలో గురువారం గుర్తింపు శిబిరం నిర్వహించనున్నట్లు ఎంఈఓ నర్సింగరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమగ్రశిక్ష పథక సంచాలకుల ఆదేశాలతో నిర్వహిస్తున్న శిబిరానికి ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని 5 మండలాల్లోని 3 ఏళ్ల నుంచి 18 సంవత్సరాల వయస్సు గల విభిన్న ప్రతిభావంతులు హాజరు కావచ్చని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చే వారు తమ ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, రేషన్‌కార్డుల నకళ్లు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకు రావాలని సూచించారు.

ఆశీర్వదించండి



శ్యామాయవలసలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మెరకముడిదాం: పేదల పెన్నిధి, సంక్షేమ సారథి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, మంత్రి బొత్స సత్యనారాయణ సోదరి, ఊటపల్లి సర్పంచ్ సంగంరెడ్డి వెంకటలక్ష్మి కోరారు. మంగళవారం రాత్రి మండలంలోని శ్యామాయవలసలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే సీఎంగా మళ్లీ జగనే కొనసాగాలని అన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యనారాయణను, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

శృంగవరపుకోట: పట్టణంలో గురువారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆపరేషన్స్ ఈఈ జి.సురేష్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో 33/11కేవీ విద్యుత్ లైన్ పనులు చేయాల్సి ఉన్నందున సరఫరా నిలుపుతున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాలవలసలో అభివృద్ధి పాలన

- రూ. 5కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు
- పథకాల రూపంలో ప్రజలకు డీబీటీ (ప్రత్యక్ష నగదు బదిలీ) విధానంలో చేకూరిన లబ్ధి రూ. 11.05 కోట్లు
- నాన్ డీబీటీ విధానంలో వివిధ పథకాల ద్వారా ప్రజలపై ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.3.84 కోట్లు



పాలవలస సచివాలయం

గుర్ల: మండలంలోని పాలవలస గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఈ గ్రామంలో 2,100 మంది జనాభా ఉన్నారు. గతంలో మౌలిక సదుపాయాలకు కూడా నోచుకోని ఈ గ్రామానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహర్దశ పట్టింది. ఈ ఒక్క గ్రామానికి ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఈ ఐదేళ్లలో రూ. 5కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.80 లక్షలతో సిమెంట్ రోడ్లు, కాలువలను, రూ. 40 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ. 20.80 లక్షలతో వెల్‌నెస్ కేంద్రానికి భవనం నిర్మించారు.జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 83.54 లక్షలు ఖర్చు వాటర్ ట్యాంకు నిర్మించడంతో పాటు ఇంటింటికీ తాగు నీటి కుళాయిల ఏర్పాటు చేశారు. 14 పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయడంతో పాటు సొంత స్థలం ఉన్న మరో 66 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసి వాటి నిర్మాణాలకు రూ.1.44 కోట్లు బిల్లుల రూపంలో ప్రభుత్వం అందజేసింది. మన బడి నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా పాలవలస ప్రాథమిక పాఠశాలలో రూ.17.77 లక్షలు, హైస్కూల్‌లో రూ.94 లక్షలతో అభివృద్ధి పనులు చేసి, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. గ్రామానికి చెందిన శ్మశానవాటికలో రూ. 3లక్షలతో షెడ్‌ను నిర్మించారు. గ్రామంలోని ప్రజల ఖాతాల్లో వివిధ పథకాల రూపంలో ఈ ఐదేళ్లలో నేరుగా రూ.11, 05, 22,018 నగదును ప్రభుత్వం జమచేసింది. అలాగే మరికొన్ని పథకాల రూపంలో పరోక్షంగా(నాన్ డీబీటీ) విధానంలో ప్రజల కోసం ప్రభుత్వం రూ.3,84,01,461 ఖర్చు చేసింది. సచివాలయం ద్వారా ప్రభుత్వ సేవలన్నీ గ్రామంలోనే అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్



వెల్‌నెస్ కేంద్రం



గ్రామంలోని కూడలి వద్ద నిర్మించిన కళావేదిక



ఇంటింట కుళాయిలు



గెడ్డబడి వీధిలో నిర్మించిన సీసీ రోడ్డు



సచివాలయం వద్ద వేసిన సీసీ రోడ్డు

పథకాల రూపంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో చేకూరిన లబ్ధి		
పథకం	లబ్ధిదారులు	నగదు వివరాలు
జగనన్న అమ్మ ఒడి	342	రూ.1,18,81,455
విద్యా దీవెన	183	రూ.35,27,008
వసతి దీవెన	138	రూ.22,10,730
రైతు భరోసా	510	రూ.1,87,67,500
సున్నా వడ్డీ (పంట రుణాలు)103	రూ.2,25,647	
పెన్షన్ కానుక	362	రూ.3,60,62,250
చేయూత	195	రూ.95,62,500
వైఎస్సార్ ఆసరా	459	రూ.89,15,977
డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ	553	రూ.8,25,814
వాహన మిత్ర	29	రూ.9,50,000

ఆర్థిక భరోసా కల్పించారు..



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు మా కటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాయి. మాకు రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలు అందాయి. ఈ డబ్బులు మాకుటుంబ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. పేదలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉంటాం.
– గెదేల వరహాలమ్మ, పాలవలస

రూపురేఖలు మారాయి..



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా గ్రామ రూపురేఖలు మారాయి. సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మించాం. ఇంటింటికీ తాగు నీటి కుళాయిలు వేశాం. పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసి మౌలిక సదుపాయాలు మెరుగుపరిచాం. గ్రామంలోని కూడలి వద్ద కళావేదిక నిర్మించాం. ప్రతీ కుటుంబాని సంక్షేమ పథకాలు అందించాం.
– పొట్నూరు కనకమ్మ, పాలవలస సర్పంచ్



బీసీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు



శ్మశాన వాటికలో నిర్మించిన షెడ్

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ



బి.శాంతి, ఆర్డీఓ

చీపురుపల్లి: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి గురువారం నుంచి ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించ నున్నట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీఓ బి.శాంతి తెలిపారు. బుధవారం ఆమె తన కార్యాలయంలో విలే కరులతో మాట్లాడుతూ రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య మాత్రమే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని స్పష్టం చేశారు. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా నామినేషన్లు తీసుకోబడవని చెప్పారు. అలాగే ప్రభుత్వ సెలవు దినాల్లో నామినేషన్ల స్వీకరణ ఉండదని స్పష్టం చేశారు.25న నామినేషన్ల ఘట్టం ముగుస్తుందని, 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. 29 వరకు నామినేషన్లు ఉపసంహరణకు గడువు ఉందన్నారు. అనంతరం బరిలో నిలిచే అభ్యర్థులు తుది జాబితా, గుర్తుల కేటాయింపు జరుగుతుందన్నారు. నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు నలుగురికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. మిగిలిన వారంతా కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో ఉండాలని స్పష్టం చేశారు.

మంత్రి బొత్స నామినేషన్‌కు తరలిరండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈనెల 19న చీపురుపల్లి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షు డు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ మాట్లాడారు. స్థానిక ఆర్డీఓ కార్యాల యంలో 19న ఉదయం 10.30 గంటలకు మంత్రి బొత్స నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి చీపురుపల్లిలోని మూడు రోడ్ల జంక్షన్‌కు చేరుకుంటారని చెప్పారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి బొత్స మాట్లాడనున్నట్లు చెప్పా రు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల్లోని ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు సర్పంచ్, ఎంపీటీసీలు, పార్టీ పదవుల్లో ఉన్నవారు, జేసీఎస్ కన్వినర్లు, సచివాల య కన్వినర్లు, గృహ సారథులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జాగ్రత్తలతో అగ్నిప్రమాదాల నివారణ



గజపతినగరం: సిలిండర్ నుంచి గ్యాస్ లీకై వచ్చే మంటలను అదుపుచేసే విధానాన్ని వివరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఓ రవిప్రసాద్

గజపతినగరం: సరైన జాగ్రత్తలు పాటించడం వల్ల అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని స్థానిక అగ్నిమాపక శాఖ అధికారి ఎం.ఎస్.వి.రవిప్రసాద్ అన్నారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అరుణశ్రీ అపార్ట్‌మెంట్ వద్ద మహిళలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో గ్యాస్ స్టౌవ్‌పై వంటలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సిలిండర్ నుంచి గ్యాస్ లీకై వ్యాపించే మంటలను అదుపుచేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు.

కొత్తవలసలో..

కొత్తవలస: స్థానిక రాజా థియేటర్ సమీపంలోని వసంత్‌విహార్ గృహ సముదాయాల్లో మహిళలకు అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపక శాఖ అధికారి వై.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. గ్యాస్ లీకై , విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వ్యాపించే మంటలను అదుపు చేయడాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు.అపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించే సమయాల్లో లిఫ్టులు వినియోగించరాదన్నారు.

జవహర్ నవోదయలో..

శృంగవరపుకోట: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కిల్తంపాలెంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై ఎస్.కోట ఫైర్ ఆఫీసర్ షేక్ మదీనా నేతృత్వంలో బుధవారం అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

గుర్ల: మండలంలోని నాగళ్లవలస సబ్‌స్టేషన్ పరిధిలోని జమ్ము, జమ్ముపేట గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి హరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపట్టనున్న కారణంగా ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని, వినియోగదారులు సహ కరించాలని కోరారు.

గొట్లాం ఫీడర్ పరిధిలో...

బొండపల్లి: మండలంలోని గొట్లాం ఫీడర్ పరిధి గ్రామాలకు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈఈ ఆర్. శంకరరావు బుధవా రం ఓ ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని గొట్లాం,అంబటివలస, రోళ్లవాక, జియ్యన్నవలస, రెడ్డిపేట, అయ్యన్న అగ్రహారం గ్రామాల పరిధిలో విద్యుత్ తీగలకు ఆను కుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేపాడ, వల్లంపూడిలో..

వేపాడ: మండల కేంద్రం వేపాడతో పాటు జంట గ్రామం వల్లంపూడిలో శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలగనుందని ఏఈ సూరిబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేపాడ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతులు చేపట్టనున్నందున విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కమనీయం...కడు రమణీయం

- ఊరురా శ్రీరామ నవమి వేడుకలు
- వైభవంగా సీతారాముల కల్యాణం

శ్రీరామనవమి వేడుకలను ఊరురా బుధవారం ఘనంగా నిర్వహించారు. జైశ్రీరామ్ నినాదం అంతటా మార్మోగింది. గ్రామాల్లోని రామాలయాల వద్ద భక్తులు చలువ పందిర్లు వేసి, ఆలయాలను పూలతో అలంకరించారు. సీతారాము లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లోక కల్యాణార్థం సీతారాముల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. మేళతాళాలు, భక్తుల జయ జయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదికల వద్దకు తీసుకొచ్చారు. పండితుల వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిజిత్ లగ్నంలో సకలగుణాభిరాముడు శ్రీరాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. సీతమ్మకు మహిళలు వివిధ రకాల స్వీట్లు, పండ్లతో సారె సమర్పించారు. రాములోరి పెళ్లి అనంతరం భక్తులకు ఆయా ఆలయాల్లో కల్యాణవేదికల వద్ద పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



లక్కవరపుకోట: శ్రీరాంపురంలో సీతారాముల కల్యాణ వేడుకలో మంగళ సూత్రాలను భక్తులకు చూపిస్తున్న అర్చకులు



జామి: జామిలో పూజలందుకుంటున్న సీతారాములు



లక్కవరపుకోట: శ్రీరాంపురంలో కల్యాణ వేదికపైకి సీతమ్మవారిని తోడ్కొనివస్తున్న వస్తున్న పురోహితులు



వేపాడ: వల్లంపూడిలో ఊరేగింపుగా సీతమ్మకు సారె తీసుకు వెళుతున్న భక్తులు



చీపురుపల్లి: ఆంజనేయపురంలోని కోదండ రాముని ఆలయంలో కల్యాణం



చీపురుపల్లి: వంగపల్లిపేటలో రామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



కొత్తవలస: మంగళపాలెంలో గురుదేవా ట్రస్టు ఆధ్వర్యంలో సీతమ్మవారికి సారె తీసుకువెళుతున్న భక్తులు



శృంగవరపుకోట :బ్రాహ్మణ వీధిలో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న భక్తులు



శృంగవరపుకోట : చింతావీధిలో పెళ్లికి సీతారామ చంద్రమూర్తులను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు



లక్కవరపుకోట: లక్కవరపుకోట రాయాలయంలో సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు



కొత్తవలస : మంగళపాలెంలో కల్యాణం జరిపిస్తున్న పురోహితులు



చీపురుపల్లి: వంగపల్లిపేటలో సీతారాముల ఊరేగింపు



మెరకముడిదాం: చినరవ్యాంలో సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు



దత్తిరాజేరు: వింద్యావాసి గ్రామంలో సీతారాములు కల్యాణంలో పాల్గొన్న భక్తులు



దత్తిరాజేరు: ఎస్.చింతలవలసలో పూజలు చేస్తున్న భక్తులు



వేపాడ: వావిలపాడులో కల్యాణం జరిపిస్తున్న సర్పంచ్ బీల రాజేశ్వరి, సతీష్ దంపతులు



వేపాడ: బొద్దాంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు



గుర్ల: గుర్లలో సీతారాముల విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



బొండపల్లి: కొవ్వాడపేటలో రాములోరి కల్యాణం జరిపిస్తున్న పండితులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): వెదుళ్లవలసలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు



గజపతినగరం: మారుతీ నగర్ కాలనీలో అన్నదానం